మీ వార్త మాకు పంపండి: 92949 92992

17.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 64

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక www.telanganacapitalnews.com

పేజీలు 5

# చేరికలకు వేళాయె..

## ఒకటి రెండు రోజుల్లో నగరానికి కేంద్ర మంత్రి బండి సంజయ్

- కాషాయం కండువా కప్పుకునేందుకు రెడీ అయిన గులాబీ శ్రేణులు
- పలువురు కార్పొరేటర్లు సైతం పార్టీ మారేందుకు సిద్ధం..?
- ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా బీజేపీ
- ఇప్పటికే బండి మెజార్టీపై అధిష్టానం నుంచి ప్రశంసలు
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు బ్యాంకు పెరగడంపై హ్యాపీ
- టార్గెట్ 2029 దిశగా అడుగులు ముందుకు..

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 8 ఎంపీలను గెలుచుకోవడం.. ఓటు బ్యాంకు సైతం భారీ స్థాయిలో పెరగడంతో ఇప్పుడు బీజేపీ చేరికలపై ఫోకస్ పెట్టినట్లుగా సమాచారం. అందులోనూ కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఇప్పటికే ఆయనకు ప్రశంసలు లభించాయి. అలాగే.. ప్రధాని మోదీ కేబినెట్‌లో చోటు లభించింది. మరోవైపు.. మిగితా ఎంపీలు సైతం మంచి మెజార్టీలతోనే విజయం సాధించడంతో ఇప్పుడు జాతీయ నాయకత్వం పూర్తిగా తెలంగాణపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో చేరికలు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ప్రజలు రికార్డు మెజార్టీ కట్టబెట్టడంతో సంజయ్ సైతం ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. అందులోభాగంగానే చేరికలను ప్రోత్సహించబోతున్నట్లుగా సమాచారం. నగరానికి వచ్చీరాగానే భారీగానే చేరికలు ఉంటాయని ఆయన అనుచరులు అంటున్నారు.



మిగతా 2



# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్లు


**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భం గా ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి వారి దర్శనానికి వెళ్ళగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, ఆలయ ఇంచార్జీ ఈఓ రామకృష్ణ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



# చేరికలకు వేళాయె..

- ఒకటి రెండు రోజుల్లో నగరానికి కేంద్ర మంత్రి బండి సంజయ్
- కాషాయం కండువా కప్పుకునేందుకు రెడీ అయిన గులాబీ శ్రేణులు
- పలువురు కార్పొరేటర్లు సైతం పార్టీ మారేందుకు సిద్ధం..?
- ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా బీజేపీ
- ఇప్పటికే బండి మెజార్టీపై అధిష్టానం నుంచి ప్రశంసలు
- పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు బ్యాంకు పెరగడంపై హ్యాపీ
- టార్గెట్ 2029 దిశగా అడుగులు ముందుకు..

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)
రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 8 ఎంపీలను గెలుచుకోవడం.. ఓటు బ్యాంకు సైతం భారీ స్థాయిలో పెరగడంతో ఇప్పుడు బీజేపీ చేరికలపై ఫోకస్ పెట్టినట్లుగా సమాచారం. అందులోనూ కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఇప్పటికే ఆయనకు ప్రశంసలు లభించాయి. అలాగే.. ప్రధాని మోదీ కేబినెట్‌లో చోటు లభించింది. మరోవైపు.. మిగితా ఎంపీలు సైతం మంచి మెజార్టీలతోనే విజయం సాధించడంతో ఇప్పుడు జాతీయ నాయకత్వం పూర్తిగా తెలంగాణపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ తొలిసారి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో చేరికలు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ప్రజలు రికార్డు మెజార్టీ కట్టబెట్టడంతో సంజయ్ సైతం ఉమ్మడి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. అందులోభాగంగానే చేరికలను ప్రోత్సహించబోతున్నట్లుగా సమాచారం.



నగరానికి వచ్చీరాగానే భారీగానే చేరికలు ఉంటాయని ఆయన అనుచరులు అంటున్నారు.

### పార్టీ బలోపేతమే లక్ష్యం

సంజయ్ రికార్డు మెజార్టీని చూసి పార్టీ అధిష్టానం ఫిదా అయింది. దాంతో మంత్రి పదవి కోసం పార్టీలోని ఎంపీలు పోటీ పడినప్పటికీ సంజయ్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. అంటే.. ఇప్పుడు అధిష్టానం దృష్టి కూడా కరీంనగర్ పైనే ఉన్నట్లుగా అర్థమవుతోంది. మరోవైపు.. బీజేపీలో చేరేందుకు బీఆర్ఎస్ నేతలు ప్లాన్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిన్నామొన్నటి వరకు బీజేపీ చేరికలను పెద్దగా పట్టించుకోలేదు. ఇక ఇప్పుడు సంజయ్ కేంద్ర మంత్రి కావడంతో అందరిలోనూ భరోసా ఏర్పడింది. దాంతో చేరికలకు క్యూ కడుతున్నట్లుగా కరీంనగర్‌లో టాక్ నడుస్తోంది. మరోవైపు..

మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వం వహిస్తున్న సిరిసిల్లలో సైతం బీజేపీ ఆధిక్యత వచ్చింది. ఇక ప్రధానంగా కరీంనగర్‌లో పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటి ఎన్నికల లెక్కలను చూస్తే ఊహించని చోట కూడా సంజయ్‌కే మెజార్టీ లభించింది. అయితే.. కరీంనగర్‌లో ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ పార్టీకి పర్సంటేజీ తగ్గినట్లుగా తెలుస్తోంది. అందుకే.. ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7 నియోజకవర్గాలపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టి.. అభివృద్ధి పనులు చేపట్టి పార్టీని మరింత పుంజుకునేలా చూడడమే తన ముందు ఉన్న లక్ష్యమని సంజయ్ సైతం భావిస్తున్నట్లు సమాచారం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు.. టార్గెట్ 2029 లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే టార్గెట్‌తోనే అధిష్టానం సూచనలతో ప్రత్యేక ఫోకస్ పెడుతారిన సమాచారం అందుతోంది.

### బీఆర్ఎస్‌కే భారీ దెబ్బ

బీజేపీ చేరికల జోష్ పెంచితే.. బీఆర్ఎస్ పార్టీకే పెద్ద దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాటు పాలించింది. దాంతో కింది స్థాయి నాయకుడు నుంచి ఎమ్మెల్యే, మంత్రి స్థాయి వరకు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. దానికితోడు ఎన్నో అక్రమ దందాలు సైతం చేశారు. ఆ పదేళ్లలో వాళ్లు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా సాగింది పాలన. అటు పోలీస్ స్టేషన్లు.. ఇటు పైరవీలు.. అన్నీ తమ కను సైగలతో నడిపించారు. ఎన్నో ఆస్తులను సైతం కూడబెట్టారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ఎంక్వయిరీ సైతం నడుస్తోంది. దాంతో ఆ లీడర్లంతా ఇప్పుడు బీజేపీలోకి జంప్ అయ్యేందుకు డిసైడ్ అయ్యారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే ఎవరూ తమ జోలికి రారు అనే ధీమా వారిలో కనిపిస్తోంది.

### కరీంనగర్ కార్పొరేషన్‌పై సంజయ్ ఫోకస్

కాగా.. కరీంనగర్ కార్పొరేషన్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు సమాచారం. ఇటీవలే పార్లమెంట్ ఎన్నికల క్రమంలో ఓ కార్పొరేటర్ సైతం బీజేపీ గూటికి చేరారు. అయితే.. ఉమ్మడి జిల్లాకు కేంద్ర బిందువైన కరీంనగర్ కార్పొరేషన్‌పై ఈసారి కాషాయం జెండా ఎగురవేయాలనేది బండి లక్ష్యంగా కనిపిస్తోంది. మరో ఆరు నెలల్లోనే కార్పొరేషన్‌కు ఎన్నికలు రాబోతున్నట్లుగా తెలుస్తోంది. కార్పొరేటర్ నుంచి ప్రస్థానం మొదలుపెట్టిన సంజయ్.. ఇక కార్పొరే షన్‌ను ఎలా చేజిక్కించుకోవడంపైనే ఫోకస్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు సంజయ్‌తో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం.

### కేడర్‌ను కలవరపెడుతున్న నోటీసులు

పార్టీలోని ముఖ్యులకు వరుసగా నోటీసులు వస్తుండడం బీఆర్ఎస్ పార్టీ కేడర్‌ను కలవరపెడుతోంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కూతురు కవిత తిహార్ జైలులో ఉన్నారు. మరోవైపు.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి, కరెంటు కొనుగోలు అంశాలపై కేసీఆర్‌కు నోటీసులు అందాయి. దాంతో ఏ క్షణమైనా పెద్దాయన అరెస్టు అవుతారంటూ ప్రచారం భారీగానే జరుగుతోంది. ఇక.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన కేటీఆర్‌కు సైతం ఇటీవల హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని పిల్ వేసిన నేపథ్యంలో ఆయనకు ఈ నోటీసులు జారీ అయ్యాయి. వీటన్నింటిని తలచుకుంటూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మదన పడుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే.. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఒక్క ఎంపీ సీటును సైతం గెలుచుకోలేకపోయింది. ఈ క్రమంలో పార్టీని పట్టుకొని ఉంటే తమకు భవిష్యత్ ఉండదని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే.. సంజయ్ సమక్షంలో కాషాయం తీర్థం పుచ్చుకునేందుకు పలువురు సంసిద్ధం అయినట్లుగా ప్రచారం జరుగుతోంది.

# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

**సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదర భావంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన, ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశారు..

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు: రామడుగు మండలం గోపాలరావుపేట ప్రగతి పాఠశాలలో 2006-07 సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు ఆదివారం గోపాల్ రావు పేట స్థానిక ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం స్వర్గీయులైన నాగేశ్వరరావు మాస్టర్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆదేశించి ప్రగతి పాఠశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఎంతో ఎత్తుకెళ్లడం అందరిని కళ్ళ ముందు చూస్తే ఎంతో గర్వంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమానికి అప్పట్లో విద్య నేర్పిన గురువులందరు హాజరయ్యారు.**

## చరిత్రలో ఈ రోజు సోమవారం

### సంఘటనలు

**1775:** అమెరికన్ రివల్యూషన్ వార్. బోస్టన్ బయట వున్న బంకర్ హిల్ ని, బ్రిటిష్ సైన్యం స్వాధీనం చేసుకుంది.
**1789:** ఫ్రెంచి రివల్యూషన్. ఫ్రాన్స్ లోని మూడవ ఎస్టేట్ (సామాన్య జనం) తమంతట తామే, నేషనల్ అసెంబ్లీ గా ప్రకటించుకున్నారు.
**1885:** స్టాట్యూ ఆఫ్ లిబర్టీ గా పిలువబడే ప్రఖ్యాత శిల్పము ఈ రోజు న్యూయార్క్ ఓడరేవు ను చేరింది (ఫ్రెంచి దేశ ప్రజలు బహూకరించారు అమెరికన్లకు).
**1940:** సోవియట్ యూనియన్ 3 బాల్టిక్ దేశాలను ( ఎస్టోనియా, లాట్వియా, లిథూనియా) ఆక్రమించింది.
**1944:** ఐస్ లాండ్ దేశము డెన్మార్క్ నుండి విడివడి స్వతంత్ర దేశముగా అవతరించింది.
**1948:** డగ్లస్ డి.సి-6 (యునైటెడ్ ఎర్ లైన్స్ ఫ్లైట్ 624), పెన్సిల్వేనియా లోని మౌంట్ కేమెల్ దగ్గర కూలి, అందులోని 43మంది మరణించారు.
**1963:** దక్షిణ వియత్నాంలో బౌద్ధుల సమస్య.
**1972:** రిఛర్డ్ నిక్సన్ పతనానికి దారితీసిన వాటర్ గేట్ కుంభకోణం బయట పడటానికి కారకులైన 5గురు మనుషులను అరెస్ట్ చేసారు.
**1978:** విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) ఏర్పడింది.
**1987:** డస్కీ సీసైడ్ స్పారో జాతికి చెందిన ఆఖరి పక్షి మరణించటంతో, ఆ జాతి పూర్తిగా ఈ భూమి మీద నుంచి అంతరించింది.
**1991:** సర్దార్ వల్లభ భాయ్ పటేల్, రాజీవ్ గాంధీ లకు భారతరత్న ను వారి మరణానంతరం భారత ప్రభుత్వం ఇచ్చింది.
**1994:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు అమెరికా లో ప్రారంభమయ్యాయి.
**2012:** రామప్ప ఆలయం పరిరక్షణకు 10వేల దివ్వెల జాతర నిర్వహించారు.

### జననాలు

**1239:** మొదటి ఎడ్వర్డ్, ఇంగ్లాండు రాజు (మ.1307).
**1682:** చార్లెస్-12, స్వీడన్ రాజు (మ.1718).
**1913:** తిరుమల రామచంద్ర, సంపాదకుడు, రచయిత, స్వాతంత్ర్యసమరయోధుడు, తెలుగుతో పాటు కన్నడ, తమిళ, సంస్కృత, ప్రాకృతాది భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహుభాషావేత్త (మ.1997).
**1973:** లియాండర్ పేస్, భారత టెన్నిస్ క్రీడాకారుడు .

### మరణాలు

**1631:** ముంతాజ్ మహల్, ప్రసవ సమయంలో మరణించింది. ఆమె జ్ఞాపకార్థం, ఆవిడ భర్త, మొగల్ చక్రవర్తి షాజహాన్ 1, ముంతాజ్ మహల్ సమాధిగా తాజ్ మహల్ ని 20 సంవత్సరాలు కష్టపడి నిర్మింపచేసాడు.
**1858:** ఝాన్సీ లక్ష్మీబాయి, భారత స్వాతంత్ర్య పోరాట యోధురాలు. (జ.1828)
**1946:** చిలకమర్తి లక్ష్మీనరసింహం, ప్రసిద్ధ తెలుగు రచయిత. (జ.1867)

### జాతీయ/అంతర్జాతీయ దినోత్సవాలు

ప్రపంచ ఎడారి, కరవు వ్యతిరేక దినం
జెమ్మా ఇంతిఫద దే (సహ్రావి ఆరబ్ డెమోక్రటిక్ రిపబ్లిక్)
బంకర్ హిల్ దే (సఫోల్క్ కంట్రీ, మసాచుసెట్స్, అమెరికా)
ఎల్ సాల్వడార్, గ్వాటెమాల దేశాలలో, ఈ రోజు, ఫాదర్స్ డే జరుపుకుంటారు.

(సేకరణ : తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి)




# బిజినెస్‌లు ఫుల్... అనుమతులు నిల్...?






- **ఎదుగుతున్న గ్రామం పై బడా బిజినెస్ దారుల చూపు**
- **పుట్టగొడుగుల్లా వెలుస్తున్న పెద్ద బిజినెస్ కేంద్రాలు**
- **చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)**

రామడుగు మండలం గోపాలరావుపేటలో ఇప్పుడు గజం జాగా లక్షల్లో పలుకుతుంది అంటే ఆ గ్రామంలో బిజినెస్ మూడు పువ్వులు ఆరుకాయలుగా ఉన్నదని చెప్పుకోవాలి. అంతేకాకుండా మండలానికి ఉండాల్సిన అన్ని రకాల వసతులు ఇక్కడ ఉన్నాయంటే ఒప్పుకోవాల్సిందే మరి. దీనిని అదునుగా తీసుకున్న కొన్ని పెద్ద బిజినెస్ కేంద్రాలు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి ఇష్టానుసారా రీతిలో వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

**ఎదుగుతున్న గ్రామంపై బడా బిజినెస్ దారుల చూపు**

గత పది సంవత్సరాల క్రితం రామడుగు మండలంలో గోపాల్ రావు పేట ఒక చిన్న గ్రామమే కానీ ఇప్పుడు గజం జాగ్రత్త అన్న లక్షల్లో పలుకుతుందంటే గ్రామం ఇంత అభివృద్ధి చెందిందో చెప్పనక్కర్లేదు. కరీంనగర్ లో దొరికే వస్తువులన్నీ ఈ గ్రామంలోనే దొరుకుతున్నాయి అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. 20 నుండి 25 గ్రామాలు కేవలం గోపాలరావుపేట మీదనే ముడి సరుకుల మీద ఆధారపడి రోజు వస్తూ పోతుండటంతో గ్రామం బిజినెస్ పరంగా చాలా అభివృద్ధి చెందింది.అలాంటి గ్రామాన్ని చిన్న గ్రామమే కదా దానికి అనుమతులు ఎందుకులే అనుకొని కొందరు బడా వ్యాపారులు కనీస అనుమతులు లేకుండా ఇష్టానుసారనీతిలో పెద్దపెద్ద బిజినెస్ పాయింట్లు ఏర్పాటు చేసి వ్యవహరిస్తున్నారని, దీనికి తోడు కొంతమంది రాజకీయ నాయకుల అండదండలను అడ్డుపెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అలాగే ధరలు కూడా ఇష్టానుసార రీతిలో పెంచి అమ్ముతున్నారని తెలిపారు. కట్టడి చేయాల్సిన అధికారులే కరునెత్తి చూడడం లేదని ఆగ్రహిస్తున్నారు.

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..?**

ఒక ప్రాంతంలో పబ్లిక్ బిజినెస్ పెట్టాలంటే కనీస అనుమతులైన పార్కింగ్, ఫైర్ అండ్ సేఫ్టీ తప్పనిసరి దీనిని విస్మరించి కొందరు యజమానులు అధికారులతో కుమ్మక్కై చేతులు తడుపుతున్నారా.....? చూసి చూడనట్లు వివరిస్తున్నారా అని అనుమానాలు కలుగుతున్నాయి. ఇష్టానుసారంగా అనుమతులను ఇస్తూ ఎవరు ఏం చేస్తారులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అలాగే ఈ గ్రామ కార్యదర్శి తీరుపై ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఎడవల్లి నరేందర్ రెడ్డి 14వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నాడని, ఈ కార్యదర్శితో గ్రామస్తులం అందరం ఇబ్బంది పడుతున్నామని చెప్పడం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాకుండా కొందరు అధికారులు ఫైరోపీలు చేసుకొని మరి ఈ గ్రామంలో పోస్టింగులు వేసుకుంటున్నారంటే మండలం మొత్తం మీద ఈ గ్రామంలో బిజినెస్ ఎంతగా నడుస్తుందో చెప్పనక్కర్లేదు. ఏది ఏమైనా గానీ అధికారులు గ్రామాలను చక్కదిద్దడంలో వారి పనులు విధిగా నిర్వహించాలని అలాగే ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బిజినెస్ పాయింట్లను గుర్తించి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# కార్మికులపై కక్ష సాధింపు చర్యలు

**టెక్స్‌టైల్ పార్క్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** తంగళ్లపల్లి మండల కేంద్రంలోని టెక్స్టైల్ పార్క్ ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ రోజు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు కార్మికులకు అన్ని విధాల మేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మరోవైపు కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబించడం దుర్మార్గమని కార్మికులకు మేలు చేయడమే ఈ ప్రభుత్వ ఉద్దేశం అయితే తగ్గించిన యారన్ సబ్సిడీని పెంచి గతంలో ఇచ్చిన మాదిరిగా ఒక మీటరు 1.42 పైసలు కార్మికులందరికీ వెంటనే అందించాలని, ఇతర సంక్షేమ పథకాలను కూడా యధావిధిగా కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రెండు, మూడు రోజుల్లోపు సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామన్నారు అవసరమైతే టెక్స్ టైల్ పార్కులో విధులను కూడా బహిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్,అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, సుంక టి మహేష్ ,దూస రాజమల్లు, మేఘ ఆంజనేయు లు, దూడం సంపత్, రాజశేఖర్, రమేష్, శ్రీకాం త్, శ్రీనివాస్, వెంకటేష్ , భాస్కర్ రాజశేఖర్, కుమార్ నరేష్, అంబదాస్, రంగయ్య, వేణు, అశోక్, రాజేష్, కనుకయ్య పాల్గొన్నారు.

# శ్రీలీల ఇన్ ఆరేంజ్

శ్రీలీల నిస్సందేహంగా తెలుగు చిత్ర పరిశ్రమలో సరికొత్త ముఖం. ఆమె ఉల్క పెరుగుదల ఆమె సమకాలీనులను అధిగమించి టాలీవుడ్‌లో ప్రస్తుతానికి అత్యంత డిమాండ్ ఉన్న నటిగా నిలిచింది. వరుస హైప్రొఫైల్ ప్రాజెక్ట్‌లతో ఆమె కెరీర్ కొత్త శిఖరాలకు ఎదుగుతోంది. విశేషమేమిటంటే, ఆమె పవన్ కళ్యాణ్ యొక్క ఉస్తాద్ భగత్ సింగ్ వంటి చిత్రాలలో ప్రధాన పాత్రలలో నటించింది. ఇంతలో, ఆమె ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో, శ్రీలీల తన అందాన్ని ఖచ్చితంగా నొక్కిచెప్పే సున్నితమైన నారింజ రంగు చీరలో అద్భుతంగా కనిపిస్తుంది. అనితా డోంగ్రే రూపొందించిన చీరలో అధునాతనతను జోడించే సున్నితమైన నమూనాలు ఉన్నాయి. తేజీ సింగ్ స్టైల్ చేసిన ఆమె జుట్టు మృదువైన అలలతో ప్రవహిస్తుంది, ఆమె మనోహరమైన రూపాన్ని పూర్తి చేస్తుంది. ఆర్తీ నైపుణ్యంగా అప్లై చేసిన మినిమలిస్ట్ మేకప్, ఆమె సహజ సౌందర్యాన్ని హైలైట్ చేస్తుంది, అయితే అనితా డోంగ్రే నుండి వచ్చిన సూక్ష్మమైన ఆభరణాలు చక్కదనాన్ని జోడిస్తాయి.









# నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు

- మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సంపూర్ణ అండదండలు
- రైస్ మిల్ ద్వారా ఐదున్నర లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో రెండున్నర లక్షల పరిహారం
- చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్‌లో ఉద్యోగం కల్పన
- సుల్తానాబాద్ కాట్నపల్లి గ్రామ ఘటన బాధితురాలి కుటుంబానికి పరామర్శ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సుల్తానాబాద్/పెద్దపల్లి:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్ మిల్‌లో జరిగిన సంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం లో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాప పై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, దనసరి అనసూయ (సీతక్క) పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుల్తానాబాద్ లో మీడియా ప్రతినిధులతో రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, పసిపాప తల్లిదండ్రులు నిద్రపోయే సమయంలో రైస్ మిల్లులో పని చేసే బీహర్ కు చెందిన వ్యక్తి తల్లిదండ్రుల దగ్గర నుంచి పాపను ఎత్తుకు వెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని, భవిష్యత్తులో పోలీసు కార్యక్రమాలు పటిష్టం చేస్తామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామం రైస్ మిల్ లో పనిచేస్తున్న దంపతుల 6 సంవత్సరాల బాలికను బీహర్ కు చెందిన నిందితుడు అత్యాచారం చేసి హత్య చేయడం జరిగిందని అన్నారు. బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే నిమిషాలలో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనీఖీలు చేసి సంఘటన స్థలంలో విచారించి నిందితుడిని పట్టుకున్నారని, అప్పటికే ఆ బాలిక చనిపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరితగతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం పెద్దపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఈ సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ., ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నా రని గమనించామని అన్నారు. డ్రగ్స్, గంజాయిని ఉక్కు పాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి సొంత ఇంటి మంజూరు, ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో పాప చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురైందని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్ మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం, అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 200 పైగా రైస్ మిల్లులు ఉంటాయని, చాలా కాలంగా సీజన్ సమయంలో ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్ నుంచి కార్మికులు ధాన్యం కొనుగోలు సమయాల్లో వచ్చి పని చేస్తారని, ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగ లేదని, దీని పట్ల చాలా బాధపడుతున్నా మని అన్నారు. ఈ పర్యటనలో మంత్రుల వెంట డిసిపి ఎం.చేతన, ఏ.సి.పి.లు గజ్జి క్రిష్ణ, రమేష్, సి.ఐ.క్రిష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేదర సంఘం అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రములో మేదరి కుల సంఘం సమావేశం బొమ్మిడి భీమయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మేదర సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడిగా బొమ్మిడి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా అలిపిరెడ్డి శంకర్, కోశాధికారిగా బొమ్మిడి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిడి సాయి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా అలిపి రెడ్డి శ్రీనివాస్, బొమ్మిడి సంతోష్, బొమ్మిడి నితీష్, బొమ్మిడి సాయి వర్ధన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నిర్వాహకులు భూమయ్య తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పురుషుల పొదుపు సంఘము బెజ్జంకి శాఖ పొదుపు సభ్యుడు బండిపెల్లి శ్రీనివాస్ మృతి చెందగా, మృతుని క్టుంబానికి మరణించగా పొదుపు సంఘం లో ఉన్న అతని మొత్తం 67,869 రూపాయలు నామినీకి నగదు రూపంలో అందించడం జరిగింది. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంఘ అధ్యక్షుడు శ్రీ సంగ రవి, ఉపాధ్యక్షుడు వాసిమల్ల రమేష్, పాలక వర్గ సభ్యులు వడ్లూరి సాయిలు, దుమాల మహేష్, తాడిచెట్టు భూమయ్య, బోనగం నర్సయ్య, బొనగిరి లింగయ్య, వడ్లూరి శ్రీనివాస్, మల్లేశం గణకులు రవీందర్ పాల్గొన్నారు.

## మాల సంఘం అధ్యక్షుడిగా రాజయ్య ఎన్నిక

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ కోనరావుపేట:** మండలం లోని సుద్దాల గ్రామ అంబేద్కర్ (మాల) సంఘం అధ్యక్షుడిగా ఎరవెల్లి రాజయ్య ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా ఎగదండీ రవీందర్, ప్రధాన కార్యదర్శిగా మహిపాల్, కార్యవర్గ సభ్యులుగా టేకుమళ్ల మురళి, కిషన్, నాగరాజ్, జగన్, తిరుపతి, రాజులు ఎన్నికయ్యైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుద్దాల తాజా మాజీ ఉప సర్పంచ్ సుద్దాల నాగరాజు పాల్గొన్నారు.

- ఎల్లమ్మ తల్లి దీవెనార్తి పంట ఉసిల్ల పంట
- ఉసిళ్లు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు

## వచ్చేశాయ్ ఉసిళ్లు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** వర్షాకాలం ఆరంభం అయ్యిందంటే చాలు రాత్రి ఏడు ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంటిముందు లైట్ వేయగానే రయ్ రయ్ అంటూ వచ్చే పురుగులే ఉసిళ్లు ... వర్షం కురవగానే సాయంకాలం వేళలో ఇవి మట్టిని పెకిలించుకొని , పుట్టల నుండి బయటకు లైట్ వెలుగులోకి వస్తాయి . పాపం లైట్ చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయి, వాటి రెక్కలు తెగిపోయి కింద పడిపోతాయి. అలాగే కొందరు ముదిరాజులు ఉసిల్ల పుట్టలను తవ్వి కూడా వాటిని తీసుకొచ్చి కట్టెల పొయ్యిలో మంగుళంలో పెట్టి వేయించి అమ్ముతుంటారు. మంగుళం అంటే కుమ్మరి వాళ్లు తయారు చేసిన కుండను సగానికి పగులగొట్టి కింది భాగంలో ఉన్నదాన్నే మంగుళం అంటారు. మంగుళం లో వేయించిన అనంతరం వీటిని తినడం వల్ల బీపీ , షుగర్ ఉన్నవారికి చాలా మంచిదని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు . ప్రస్తుతం వీటిని తినేవారు, అమ్మే వారు కూడా కరువయ్యారు. రైతులు అధికంగా క్రిమిసంహారక మందులు భూమిలో వేయడం స్ప్రే చేయడం వల్ల కూడా ఉసిల్ల జాతి అంతరించిపోతుంది . ఇవి రైతు నేస్తాలు అని చాలామందికి తెలిసి ఉండకపోవచ్చు. మైక్రోస్కోప్లో సైతం కనపడని అతి చిన్న కీటకాలను ఉసిల్లు తిని, అవి రైతుల పంటకు హాని చేసే కీటకాలను తిని, ఉసిల్లు రైతుకు మేలు చేస్తున్నాయి. ఊసిల్లను అలాగే తినకుండా , ఇంకొందరు మాత్రం తెల్లజొన్నలను మంగుళంలో వేయించుకొని పాప్కార్ లాగా వున్న వాటితో తినటం జరుగుతుంది. ఉసిల్లు మంచి టేస్ట్ తో ఉంటాయని పలువురు పూర్వీకులు తెలుపుతున్నారు. ఇది సంవత్సరానికి ఒకసారి మాత్రమే వచ్చే పంట.

**ఎల్లమ్మ తల్లి దీవెనార్తి ఉసిల్ల పంట**

ఆధ్యాత్మికపరంగా చూస్తే రేణుక ఎల్లమ్మ తల్లి తన భర్త మునిరాజును ప్రాణాలతో కాపాడుకోవాలనే తలంపుతో సత్యాన్న బోనం, మోచేతితో వడ్లు దంచి, కంటి రెప్పలతో చెరిగి, సత్యంగా బోనం వండితే, దానిని ఎల్లమ్మ తల్లి మేనబావ కార్తీక రాజు, మాయ యోధుడిచే ఆ బోనాన్ని ఎంగిలి చేయిస్తాడు. ఎంగిలి భోనం ఎలా సమర్పిస్తానని, తలిచిన ఎల్లమ్మ తల్లి తిరిగి అదే కుండలో పాలు, పంచదార, నెయ్యి పోసి పాయసం తయారు చేస్తుంది. ఆ బోనం కుండలో కొన్ని అన్నం మెతుకులు ఉంట్టాయి. ఆ మేతుకులను పుట్టలో పోసి, ఎల్లమ్మ తల్లి ఏడాదికి ఒకసారి ముదిరాజులకు పంట వస్తుందని దీవించిచారనే కథ ప్రచారంలో వుంది. నిజంగా కూడా ఉసిల్లు రెక్కలు వీడిన తరువాత అన్నం మెతుకుల లాగే కనిపిస్తాయి కదా.